ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

సోమవారం 27-10-2025 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :146 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## కెనడా చీటింగ్ చేసింది..వాణిజ్య చర్చలన్నీ ఆపేస్తున్నా

కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. ఆ దేశం చీటింగ్ చేస్తోందని, తన సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు తీర్పును అక్రమంగా ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు



కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. ఆ దేశం చీటింగ్ చేస్తోందని, తన సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు తీర్పును అక్రమంగా ప్రభావితం మిగతా 2లో

## భారత్ ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశం..

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా భారత్ ఆదర్శమని మరియా మచాడో వ్యాఖ్య

స్వేచ్ఛాయుత వెనిజులాలో ప్రధాని మోదీకి ఆతిథ్యం ఇవ్వాలని ఉందని వెల్లడి



ఈ ఏడాది (2025) నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, వెనిజులా ప్రజాస్వామ్య ఉద్యమకారిణి మరియా కొరినా మచాడో భారత్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. మిగతా 2లో

## కరీబియన్ జలాల్లో అమెరికా మళ్లీ దాడి

ఆరుగురు మృతి.. వెనిజులా డ్రగ్స్ ముఠా సభ్యులన్న హెగ్సెత్

కరీబియన్ సముద్ర జలాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ బోటుపై చేపట్టిన వైమానిక దాడిలో ఆరుగురు చనిపోయారని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తెలిపారు.



వాషింగ్టన్: కరీబియన్ సముద్ర జలాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ బోటుపై చేపట్టిన వైమానిక దాడిలో ఆరుగురు చనిపోయారని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తెలిపారు. మిగతా 2లో

## మంత్రుల మధ్య వాటాల గొడవలను సీఎం సెటిల్ చేస్తున్నారు



- ఇందిరమ్మ రాజ్యంలో అవినీతి పెరిగిపోయిందన్న వేముల
- రోడ్ల టెండర్లలో రూ.8 వేల కోట్ల భారీ కుంభకోణం జరిగిందని ఆరోపణ
- హ్యామ్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. 'ఇందిరమ్మ రాజ్యం'లో రోజుకో అవినీతి, పూటకో కుంభకోణం బయటపడుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. మిగతా 2లో

## మున్సిపాలిటీలకు రూ.2,780 కోట్లు

రూ. 2,780 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

రాష్ట్రవ్యాప్తంగా 138 పురపాలక సంఘాల్లో 2,432 పనులకు ఆమోదం

వెంటనే టెండర్లు పిలవాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 2,432 పనులకు ఆమోదం..

కొత్త మున్సిపాలిటీలకు రూ. 15 కోట్లు..

రాష్ట్రంలోని మున్సిపాలిటీ ల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది

ఒకే సారి రూ. 2,780 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

ఈ నిధులను తెలంగాణ కోర్ అర్బన్ సిటీ మినహాయించి.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 138 మున్సిపాలిటీలు, కొత్తగా ఏర్పాటైన కార్పొరేషన్లలో ఖర్చు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

కొత్త మున్సిపాలిటీలు, కొత్త గ్రామాలు విలీనమైన మున్సిపాలిటీల్లో పనులకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.


మున్సిపాలిటీలకు ఒక్కోదానికి రూ.15 కోట్లు, కొత్త కార్పొరేషన్లకు రూ.30 కోట్లు, గ్రామాలను విలీనం చేసిన మున్సిపాలిటీలకు రూ.20 కోట్ల చొప్పున వెంటనే పంపిణీ చేయాలని తెలిపారు.

**నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**కొత్త మున్సిపల్ కార్పొరేషన్లకు రూ.30 కోట్లు**

**వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని సీఎం ఆదేశం**

**ప్రాధాన్యతా క్రమంలో పనులు..**



ఇప్పటికే ఉన్న మున్సిపాలిటీల విస్తరణతోపాటు కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలన్నింటిలో అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర బడ్జెట్‌లో పొందుపరిచిన నగరాభివృద్ధి నిధులతోపాటు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి నుంచి ఈ నిధులను మంజూరు చేశారు.

రాష్ట్రంలోని మున్సిపాలిటీ ల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. ఒకే సారి రూ. 2,780 కోట్లు విడుదల చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నిధులను తెలంగాణ కోర్ అర్బన్ సిటీ మినహాయించి.. మిగతా 2లో

## 15 నెలల్లో వెయ్యి ఎకరాలు కాపాడాం



- ప్రజల్లో అవగాహన వచ్చినప్పుడే పరిస్థితుల్లో మార్పు వస్తుందని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ అన్నారు.
- 'హైడ్రాను ఎందుకు ఏర్పాటు చేశారు..హైడ్రా ఏం చేస్తుందనే విషయమై' ఇప్పుడు అందరిలో అవగాహన వచ్చిందని అన్నారు.
- సాంస్కృతిక వారసత్వ పరిరక్షణతో పాటు.. పర్యావరణ పరిరక్షణకు ఐక్యరాజ్యసమితి పెద్ద పీట వేస్తుందని అన్నారు.

ప్రజల్లో అవగాహన వచ్చినప్పుడే పరిస్థితుల్లో మార్పు వస్తుందని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ అన్నారు. 'హైడ్రాను ఎందుకు ఏర్పాటు చేశారు..హైడ్రా ఏం చేస్తుందనే విషయమై' ఇప్పుడు అందరిలో అవగాహన వచ్చిందని అన్నారు. మిగతా 2లో

## జీఎస్టీ సంస్కరణలు ఉపాధి ఉత్సవ్‌గా మారాయి

**దేశ నిర్మాణంలో యువత కీలకం**

రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ వర్చువల్ ప్రసంగం

51 వేల మందికి నియామక పత్రాలు అందజేత

ఇవి ఉద్యోగాలు కావు.. జాతి నిర్మాణానికి దక్కిన అవకాశాలు

యూపీఎస్సీ అభ్యర్థుల కోసం అందుబాటులో 'ప్రతిభా సేతు'

రోజ్‌గార్ మేళాల ద్వారా 11 లక్షల మందికి ఉద్యోగాలిచ్చాం



దేశంలోనియువతకు సాధికారిత కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ చెప్పారు. దేశ నిర్మాణంలో యువత మిగతా 2లో

## ఉగ్ర బాధితులను, కారకులను ఒకే గాటన కట్టరాదు



ఉగ్రవాదులను కాపాడేందుకు ప్రయత్నాలు

సంస్కరణలను చేపట్టకుంటే ఐరాస వృథా

విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ: కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడికి కారకులైన వారిని రక్షించేందుకు ఐరాస భద్రతా మండలిలో జరిగిన ప్రయత్నాలను విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మరోసారి ఎండగట్టారు. వ్యూహం పేరుతో ఉగ్రదాడి బాధ్యులను, కారకులను ఒకే గాటన కట్టడం సరికాదని పేర్కొన్నారు. మిగతా 2లో

## అమరవీరులకు చేతులెత్తి నమస్కరిస్తూ, క్షమాపణ కోరుతున్నా

**జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ**

గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు

అమరవీరుల కుటుంబాలకు తలా రూ. కోటి ఇవ్వాలని డిమాండ్

'జాగృతి జనం బాట' పేరుతో 33 జిల్లాల పర్యటనకు శ్రీకారం

అమరవీరుల కుటుంబాలకు కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్

బీఆర్ఎస్ పాలనలో వారికి పూర్తి న్యాయం జరగలేదని అంగీకారం



అమరవీరులకు, అమరవీరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు చేతులెత్తి నమస్కరిస్తూ క్షమాపణ కోరుతున్నానంటూ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు ఉదయం గన్ పార్కులోని మిగతా 2లో

## పార్టీ మారితే కేసులు ఎత్తివేస్తామన్నా పార్టీ మారలేదు



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి భయంతో దిగజారి నీతిమాలిన రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.
- పార్టీ మారితే కేసులు ఎత్తివేస్తామన్నా తాను పార్టీ మారలేదని చెప్పారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి భయంతో దిగజారి నీతిమాలిన రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ మిగతా 2లో

## జూబ్లీహిల్స్‌లో ఆ పార్టీకి గట్టిగా బుద్ధిచెప్పాలె..

ఉద్యోగాలివ్వకుండా మద్యానికి నోటిఫికేషనా?

నిరుద్యోగ బాకీకార్డు ఆవిష్కరణలో హరీశ్‌రావు

యువతను నిలువునా ముంచిన కాంగ్రెస్.. నిరుద్యోగులను గాలికొదిలేసి మూటల కోసం సీఎం, మంత్రుల కొట్లాట: హరీశ్

విద్యాబుద్ధుల్లేని, క్రిమినల్ కేసులున్న సీఎంలలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిన వ్యక్తి మనకు ముఖ్యమంత్రిగా ఉండటం దౌర్భాగ్యం.

సీఎంగా, విద్యాశాఖ, మున్సిపల్, హోంశాఖల మంత్రిగా ఫెయిల్ అయిన రేవంత్ కలెక్షన్ల మంత్రిగా మాఫస్ట్ ర్యాంకులో పాసైండు. అధికార కాంగ్రెస్ నేతలు జాబులు నింపుడు వదిలి జేబులు నింపుకొనే పనిలో మునిగి తేలుతున్నారని, పనుల్లో కమీషన్లు, ఫ్యాక్టరీల్లో వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు దెప్పిపొడిచారు.

బోగస్ హామీలతో మోసం చేసిన రేవంత్‌రెడ్డి కండ్లు తెరిపించాల్సిన సమయం ఆసన్నమైందని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు.

**జాబుల్లేవ్.. జేబులకే!**

**నిరుద్యోగులు దండుకట్టి కాంగ్రెస్‌ను ఓడించాలె**

**రేవంత్, రాహుల్‌గాంధీల కండ్లు తెరిపించాలె**

'చేతిలో ఉన్న అవకాశాన్ని వినియోగించుకొని చెయ్యి పార్టీకి షాక్ ఇవ్వాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సుయాత్ర చేసిన నిరుద్యోగులు.. ఇప్పుడు ఓడించి సురుకుపెటాలె' అని పిలుపునిచ్చారు. లేకుంటే వచ్చే మూడేండ్లు మోసపోవడం తప్ప చేసేదేం ఉండదనన విషయాన్ని విస్మరించవద్దని సూచించారు.



విద్యాబుద్ధుల్లేని, క్రిమినల్ కేసులున్న సీఎంలలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిన వ్యక్తి మనకు ముఖ్యమంత్రిగా ఉండటం దౌర్భాగ్యం. సీఎంగా, విద్యాశాఖ, మున్సిపల్, హోంశాఖల మంత్రిగా ఫెయిల్ అయిన రేవంత్ కలెక్షన్ల మంత్రిగా మాఫస్ట్ ర్యాంకులో పాసైండు. మిగతా 2లో

## 'అన్నం పెట్టిన చెయ్యికి సున్నం పెట్టడం కేసీఆర్ కుటుంబ నైజం'



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్‌తరపున మంత్రి సీతక్క ప్రచారం చేశారు.
- బోరబండలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొని సీతక్క ప్రసంగించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్‌తరపున మంత్రి సీతక్క ప్రచారం చేశారు. మిగతా 2లో

# పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్లే ఫర్ పింక్

- వినూత్నంగా బ్యాడ్మింటన్ టోర్నమెంట్
- ఇప్పటికి 2000 మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్ పరీక్షలు
- మొత్తం 10వేల మందికి పరీక్షలు చేయాలని నిర్ణయం
- క్యాన్సర్ రోగుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీ ప్రారంభం

నగరంలోని పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం కొండాపూర్‌లోని ఎ జోన్‌లో ప్లే ఫర్ పింక్ అనే పేరుతో వినూత్నమైన బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. ఆస్పత్రి ఆధ్వర్యంలో మొత్తం 10వేల మందికి క్యాన్సర్ పరీక్షలు చేయాలని ఈ ఏడాది ఆరంభంలో నిర్ణయించుకోగా, ఇప్పటికి 2వేల పరీక్షలు పూర్తయ్యాయి. ఇందులో ప్రధానంగా మహిళలకు రొమ్ముక్యాన్సర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, క్యాన్సర్‌పై అవగాహన పెంచేందుకు ప్లే ఫర్ పింక్ అనే పేరుతో ఈ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. దీంతోపాటు.. క్యాన్సర్ రోగులు, వారి బంధువుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీని కూడా ప్రారంభించారు. క్యాన్సర్ రోగులకు తగిన మద్దతు లభించడం లేదు. వారికి చికిత్స గురించిన అనుమానాలున్నా, ఆర్థిక సమస్యలున్నా, లేదా భావోద్వేగపరంగా ఏమైనా మానసిక ఇబ్బందులున్నా వాటి గురించి సరిగా చెప్పేవారే ఉండట్లేదు. అందుకే హీలింగ్ ఆర్బిట్ అనేది వారందరికీ ఉమ్మడిగా ఉండే వర్చువల్ కమ్యూనిటీ. ఇది ఎంతగానో ఉపయోపడుతుంది. ఇందులో క్యాన్సర్ రోగులు, వారి బంధువులు ఎవరైనా చేరొచ్చు. వారి వారి అభిప్రాయాలు, అనుభవాలు పంచుకోవచ్చు. చికిత్స పరంగా గానీ, మానసిక పరంగా గానీ ఏమున్నా ఇందులో ఒకరితో ఒకరు చెప్పుకోవచ్చు. ఎవరికైనా ఏమైనా సాయం కావాలని ఇందులో అడిగినా అది అందించే ప్రయత్నం ఆస్పత్రి తరఫు నుంచి చేస్తారు.




నాలుగు 'సి'ల ఆధారంగా క్యాన్సర్‌పై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని ఆస్పత్రి వర్గాలు భావిస్తున్నాయి. అవి క్లినీషియన్స్, కాలేజెస్, కార్పొరేట్, కమ్యూనిటీ. ఈ నాలుగు వర్గాలు సమాజంలోని నాలుగు ప్రధాన రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి కాబట్టి, వీళ్ల ద్వారా సమాజం నలుమూలలకు చేరుకుని అందరికీ క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలని నిర్ణయించారు. అందుకోసం ప్లే ఫర్ పింక్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ నాలుగు రంగాల ప్రముఖులనే ఎంచుకున్నారు. క్లినీషియన్స్ తరఫున పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రఘురామిరెడ్డి, కాలేజెస్ తరఫున ప్రజ్ఞ డిగ్రీ, పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్ చారి, కార్పొరేట్ తరఫున స్మార్ట్ ఐఎంఎస్ ఇంక్. హెచ్‌ఆర్ విభాగం వైస్ ప్రెసిడెంట్ చైతన్య కాంతి, కమ్యూనిటీ తరఫున అమీన్పూర్ మండల్ పద్మసాలి సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి చెన్నమోహన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్లే ఫర్ పింక్ ప్రధాన ఉద్దేశమిదీ..క్యాన్సర్ చికిత్సలను అందరికీ అందుబాటులో ఉండేలా, వీలైనంత తక్కువ ఖర్చుతో అందించేలా, అంతర్జాతీయ స్థాయి చికిత్స ప్రమాణాలు పాటించేలా చేసే ఉద్దేశంతో, దాని గురించి అందరికీ తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. పై హెల్త్ ఆస్పత్రిలో క్యాన్సర్ చికిత్సలకు సాక్ష్యాల ఆధారిత ప్రోటోకాల్స్, అత్యాధునిక టెక్నాలజీలు, రోగి ఆధారిత విధానాలు పాటిస్తున్నారు. అనుభవజ్ఞులు, నిపుణులైన అంకాలజిస్టులు, అత్యాధునిక సదుపాయాలు, నాణ్యమైన ఫలితాలపై దృష్టితో ప్రతి ఒక్క రోగికీ అందుబాటులోనే అంతర్జాతీయ స్థాయి క్యాన్సర్ చికిత్సలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు, భాగస్వాములు, అతిథులు అందరికీ కృతజ్ఞతలు. ప్లే ఫర్ పింక్ అనేది కేవలం ఒక క్రీడా టోర్నమెంటు మాత్రమే కాదని, క్యాన్సర్‌పై అవగాహనకు ఇదొక వేదిక అని తెలియజేసిన ప్రతి ఒక్కరికీ పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి తరఫున ధన్యవాదాలు.
8

# జన నేతకు అడుగడుగునా జన నీరాజనం...

- గ్రామస్తులకు వెన్ను దన్ను గా ఉంటా...
- శాలివాహన సంఘ భవనాన్ని ప్రారంభించిన పిఎస్ఆర్...
- గ్రామంలోని ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సిమెంట్ అందిస్తా: పొనుగోటి..



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాత గూడూరు గ్రామంలో పిఎస్ఆర్ (బాపు) సహకారం తో నూతనంగా నిర్మించిన శాలివాహన సంఘం (కుమ్మరి) భవన ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు( బాపు) రాగా సంఘ అధ్యక్షులు గంగాధరి మల్లేశం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు గ్రామంలోని మహిళలు, చిన్నపిల్లల నుండి పెద్దల వరకు మంగళ హారతులతో పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులతో కలసి కాలి నడకన వెళ్లి సంఘ భవనాన్ని కొబ్బరి కాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ తన కన్నతల్లి లాంటి గ్రామాన్నీ కంటికి రెప్పలా చూసుకుంటానని ఎవరికి ఏ అవసరం వచ్చినా వెన్నంటి ఉంటానని ఇప్పటికే గ్రామంలో నియోజక వర్గం లో ఎక్కడా లేని విధంగా మంత్రి అడ్లూరి సహకారంతో 100 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని, గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ముందుకు వస్తే మంజూరు చేయిస్తానని, ఇప్పటికే మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి తాను స్వతహా గా 200 సిమెంట్ బస్తాలు అందిస్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గంగాధర్ మల్లేశం పాలకవర్గ సభ్యులు, తాజా మాజీ సర్పంచ్ కొంగల జగదీశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కొంగల చంద్రా రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ముస్కు కవితా దేవేందర్ రెడ్డి, నూనె శ్రీనివాస్, జక్కు రవి, ఉప్పుమల్ల అజిత్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ సీజ్ విద్యార్థుల భవిష్యత్తు అయోమయమ్

శేరిలింగంపల్లిలోని శ్రీ చైతన్య స్కూల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు అకస్మాత్తుగా సీజ్ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆగ్రహం చెలరేగింది. వారం రోజులుగా పాఠశాల మూసివేయబడటంతో వెయ్యి మందికి పైగా విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో స్కూల్‌ను మూసివేయడం పిల్లల భవిష్యత్తుతో ఆటలు ఆడటమే అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. వారి వాదన ప్రకారం ఈ భవనం తొమ్మిది సంవత్సరాలుగా అదే ప్రాంగణంలో పాఠశాలగా నడుస్తోంది. ఇంతకాలం ఎటువంటి అభ్యంతరాలు లేకుండా కొనసాగుతుండగా ఒక్కసారిగా సీజ్ చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. "భవనంలో లోపాలున్నాయని చెప్పి సీజ్ చేస్తే, శేరిలింగంపల్లిలోని 90 శాతం ప్రైవేట్ స్కూల్స్ కూడా మూసివేయాల్సిందే కదా? మరి ఎందుకు ఒక్క శ్రీ చైతన్య స్కూల్‌నే టార్గెట్ చేస్తున్నారు?" అని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు. "సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి గారు చెప్పాలి ం ఈ నిర్ణయం మీదె అయితే ఆధారం ఏమిటి? లేకపోతే పూర్తి సమాచారం లేకుండానే సంతకం చేశారా? పిల్లల చదువులు ఆగిపోతే బాధ్యత ఎవరిది?" అని వారు ప్రశ్నించారు. అకాడమిక్ ఇయర్ మధ్యలో స్కూల్‌ను సీజ్ చేయడం పరిపాలనా నిర్లక్ష్యం కాదు, నేరమని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "భవనంలో లోపాలు ఉన్నా వేసవి సెలవుల్లో సరిచేయమని సూచించవచ్చు. కానీ ఇప్పుడు ఈ సమయానికి సీజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు రోడ్డుపాలవుతోంది" అని పేర్కొన్నారు. "ఇలా విద్యార్థులపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే అధికారులను క్షమించం. సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి గారు వెంటనే జోక్యం చేసుకుని సీజ్ ఆర్డర్‌ను రద్దు చేయాలి. లేకపోతే తల్లిదండ్రులం అందరం ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతాం" అని హెచ్చరించారు. సీజ్ ఆదేశాలను వెంటనే ఉపసంహరించి, తరగతులు తక్షణమే పునఃప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి, తల్లిదండ్రులతో చర్చించి సమయానుకూల పరిష్కారం చూపాలని కోరారు. "ప్రశాంతి , అక్రమ నిర్మాణాలపై చూపే కఠినత్వం విద్యార్థులపై చూపొద్దు. స్కూల్ భవనం కూలిపోలేదు, కానీ మీ నిర్లక్ష్యంతో పిల్లల ఆశలు మాత్రం కూలిపోతున్నాయి. పిల్లల భవిష్యత్తును అధికారుల అజాగ్రత్తకు బలిచేయొద్దు ం వెంటనే చర్య తీసుకోండి!

# గుంతల రోడ్లపై బిఆర్ఎస్ నేతల నిరసన : కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో గుంతలు పడి, వర్షపు నీరు నిలిచిపోయి అధ్వానంగా మారిన రోడ్లపై బిఆర్ఎస్ నేతలు ఆదివారం నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుతో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గోతులతో సెల్ఫీ కార్యక్రమం చేపట్టారు. ఆరు గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, రెండేళ్ల పాలనలో రోడ్లపై కనీసం మట్టి కూడా పోయలేదని బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. గ్రామీణ జాతీయ రహదారుల దుస్థితి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రజా పాలనను గాలికి వదిలేసి అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. తక్షణమే రోడ్లు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఛలో డిల్లీ

హలో మాల.. చలో ఢిల్లీ.. కరపత్రం ఆవిష్కరణ కరత్రాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి



హలో మాల.. చలో ఢిల్లీ.. కరపత్రం ఆవిష్కరణ కరత్రాన్ని జాతీయ మాల మహానాడు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం, ఉపాధ్యక్షులు పడిగం ఆంజనేయులు అధ్యక్షతన నవంబర్ 26న జరిగే చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభకు సంబంధించిన కరపత్ర ఆవిష్కరణను ఆదివారం మేడ్చల్ నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి చేతుల మీదుగా వారి నివాసంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన అందరి సమిష్టి భాద్యత అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు, నాగారం పట్టణ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కీసర మండల అధ్యక్షులు కోలా కృష్ణ యాదవ్, జాతీయ మాల మహానాడు సంఘం దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు అరిగే నాగరాజు, ఆర్ జీ కె కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాట రాజు, ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాయ్ రాజు, మాల సంఘం సీనియర్ నాయకులు దిలీప్, మోతె రాజేంద్ర ప్రసాద్, యువ నాయకులు ప్రవీణ్, కేవీఆర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి విద్యుత్ గాయానికి కారణమైన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

- దళిత సంఘాల ఐక్య కార్యాచరణ రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి
- సిఐటీయు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



గజ్వేల్ మండలం కోమటిబండ ప్రాథమిక పాఠశాలలో 5 వ తరగతి చదువుతున్న మన్విక్ అనే విద్యార్థి విద్యుత్ షాక్ తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్లిన విషయం తెలుసు కున్న చిప్పల యాదగిరి దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి మరియు సందబోయిన ఎల్లయ్య సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి విద్యార్థి సుంచు మన్విక్ తండ్రి స్వామిని కలసి పాఠశాల విద్యార్థుల సమస్యలు ఉపాధ్యాయులు పెడుతున్న ఇబ్బందులు అన్నీ అడిగి తెలుసుకోవడం జరిగింది. ముగ్గురు ఉపాధ్యాయులు ఆయాలు అటెండర్ లు ఉండి కూడ చదువుకునే చిన్న చిన్న పిల్లలచేత శక్తికి మించిన పనులు చేపిస్తున్నారు అని తెలపడం జరిగింది యాదగిరి మాట్లాడుతూ మంచి విద్యను బోధించి రేపటి భవిష్యత్తు సూర్యులు గా తయారుచేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుంది అని అన్నారు. అలాగే ఈ ఘటనకు కారణమైన ఆ ఉపాధ్యాయుని పై కఠిన చర్యలు తీసుకోవాలని రేపు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని కలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు ఉబ్బని అంజనేయులు మరియు ఎస్ ఎఫ్ ఐ నాయకులు ప్రవీణ్, మహేష్ పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై దాడి చేసిన రాకేష్ కిషోర్ ని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి: ఎమ్మార్పిఎస్

నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే భారీ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి.



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ నేడు గంగాధర మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు గంగాధర రవి అధ్యక్షతన... ఎమ్మార్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పిఎస్ కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ హాజరై, మాట్లాడుతూ... చీఫ్ జస్టిస్ గవాయి మీద ముమ్మాటికీ కావాలని చేసిన దాడి. ఇది యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం రాకేష్ కిషోర్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే నిరసన ప్రదర్శనకు గంగాధర మండలం నుంచి ప్రతి గ్రామం నుంచి బస్సులను ఏర్పాటు చేసుకొని హైదరాబాద్ తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిలుముల రాజన్న, చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి తాడగొండ శంకర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 3నా ఛలో ఏటూరునాగారం ఐటిడిఎ ముట్టడి కరపత్రం ఆవిష్కరణ

తెలంగాణ ఆదివాసి ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్ నవంబర్ 3నా ఛలో ఏటూరు నాగారం ఐటిడిఎ ముట్టడి కరపత్రంను ఒడ్డెగూడెం కోడిశాల లింగాల బొల్లపల్లి బంధాల బోటి లింగాల ఆవిష్కరించడమైనది.

వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంతంలో లుగా చెప్పుకుంటున్న లంబాడీలు 1971 జనాభా లెక్కల ప్రకారం కర్నూలు 12778, అనంతపూర్ 43345, కడప 7874, చిత్తూరు 11515 , శ్రీకాకుళం ఒక్కరు ఈ జిల్లాలో మాత్రమే ఉన్నరు, హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం పరిపాలనలోని లుగా ఉన్నామని చెప్తున్నా మీరు 1971 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ ఎస్టీలుగా కనబడలేదు మీరు ఎక్కడ నుండి వచ్చారో బీరాలు పలికే లంబాడీ నాయకులు చెప్పాలి .1976 సంవత్సరం తరువాత రిజర్వేషన్ పేరుతో తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు 75 శాతం, డీఎస్పీలు, సిఐలు, కానిస్టేబుల్ గా 80% ఉద్యోగాలు పొందినారు సీఎంస్ట్ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన దగ్గర నుండి సుమారుగా 80% వరకు మీరే లబ్ది పొందినవారు ఇలా చెప్పుకుంటూ పోతే గురుకులం అడ్మిషన్స్ ఎంబిబిఎస్ అడ్మిషన్స్, ఐఐటిఎన్.ఐ.టి,ఐఐటి ఐటీ లలో రిజర్వేషన్ పేరుతో దొడ్డి దారిలో వచ్చిన మీరే పొందుతున్నారు.ఆర్టికల్ 275 ప్రకారం నిధులు మంజూరూ తో ఏర్పడినటువంటి ఈ ఎం ఆర్ ఎస్ స్కూళ్లలో అడ్మిషన్ పొంది ఆదివాసిని అంతం చేసే కుట్రలు జరుగుతున్నాయి, చేస్తున్నారు.ఈ కుట్రలకి రాజకీయ నాయకులు అధికారులు ఆద్యం పోసి



ఆదివాసీల్ని ఆట బొమ్మల వలె చూస్తున్నారు. లంబాడీలను నెత్తిన పెట్టుకుంటున్న ప్రభుత్వ పాలకులకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది 1976 సంవత్సరంలో పనిచేసిన ఐఏఎస్ అధికారులు సామాజిక స్పృహతో న్యాయంగా నీతిగా వ్యవరించి లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ వర్తించదని చెప్తే ఇప్పుడున్న అధికారులు లంబాడీలులు, లంబాడీలకు రిజర్వేషన్, లంబాడీలకు జనాభా ప్రాతిపదిక పథకాలు అమలు చేస్తాం,అందిస్తాం అని చెప్పేసి ఆదివాసీల్ని అడవులకే పరిమితం చేయడమే కాకుండా మనుగడ లేకుండా చేస్తున్నారు.ఇది లంబాడీలతో ఉద్యమం కాదు ప్రభుత్వ యంత్రాంగంతో ఉద్యమం ప్రభుత్వ అధికారులతో ఉద్యమం ప్రభుత్వా అధికారుల నిర్లక్ష్య ధోరణితో ఉద్యమం ఈ ఉద్యమం మరో కొమరం భీమ్ ఉద్యమం లాగా ముందుకు సాగుదాం,మనం సాధించుకుందాం.

# న్యాయవాది సుంకర నరేష్ కు ఘనంగా సన్మానం





కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడ జనప్రియ సిల్వర్ క్రెస్ట్ లోని దాదాపు 800 మంది ఎన్నో ఏళ్లుగా సరిహద్దులోని శివ సాయి ఎన్ క్లేవ్ నుండి జనప్రియ సిల్వర్ క్రెస్ట్ మీదుగా పారుతున్న డ్రైనేజీ వల్ల రోగాలు బారిన పడుతున్నామని, డ్రైనేజీ నిర్మించి సమస్యకు పరిష్కారం చూపించాలని జనప్రియ సిల్వర్ క్రెస్ట్ వాసులు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మొర పెట్టుకున్న లాభం లేకుండా పోయింది. దీంతో సదరు సమస్యను హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ సామాజిక కోణంతో సమస్యకు పరిష్కారం చూపించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై హైకోర్టులో కేసు వేసి రెండు వారాల్లోపు సమస్యకు పరిష్కారం చూపించాలని ఆదేశాలు ఇచ్చిన సంగతి విదితమే. హైకోర్టు ఆదేశాలతో ఆదివారం జలమండలి అధికారులు ప్రిసిషన్ క్లీనింగ్ వెహికల్ తో పనులు మొదలు పెట్టారు. సిల్వర్ క్రెస్ట్ కాలనీ వాసులు, సభ్యులు ఇంతటి విజయానికి కారణమైన హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కిరణ్, కిషోర్, వెంకటరమణ, సంతోష్, రవితేజ , రాఖీ శుక్ల, హేమలత, వందన , శ్రీనివాస్, రామ్, అమిత్, అనంత్ నాగమల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఆర్ ఓ కార్యాలయం ముందు కోతుల నుండి కెరమెరి ప్రజలను విముక్తి పరిచాలని ఈ ధర్నాను విజయవంతం చేయాలని



కేరమెరి మండల కేంద్రంలో మంగళవారం రోజున తేదీ 28 /10/2025 ఉదయం 10:30 కి అంబేద్కర్ స్టాచ్ దగ్గరికి కోతులతో ఇబ్బందులు పడుతున్నటువంటి అన్ని కాలనీవాసులు అంబేద్కర్ స్టాచ్ దగ్గర చేరుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ కూటికేల ఆనంద్ రావు విజ్ఞప్తి చేస్తున్నారు ఈ సమస్య ఒక ఆనంద్ రావు దో కాదు ఇది మండలంలో ఉన్నటువంటి అన్ని వాడలు మాలివాడ నేరు నగర్ సకరంగూడా సుల్తాన్ గూడ ఎస్సీ కాలనీ జనరల్ వార్డ్ కేరామేరి మజీద్ వాడ చందు కూడా బోయవాడ జెడ్పిఎస్ఎస్ స్కూల్ వాడ కేరమేరి కిరాణా షాపుల కూరగాయల షాపులు ఫ్రూట్స్ షాపుల యజమానుల సమస్య కావున కెరమెరి గ్రామపంచాయతీలో ఉన్నటువంటి అన్ని కాలనీవాసులు ఈ ధర్నాలో ప్రజలు పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరుతున్నాను ఇది అతీతంగానో లేకపోతే ధర్నా నో కాదు ఇది ప్రజల ధర్నా ప్రజల సమస్యల ధర్నా ఈ ధర్నాలో ప్రజలు పాల్గొని ప్రజల సమస్యలను పరిష్కారదిశగా ముందుకు వెళ్దామని నేను కోరుకుంటున్నాను మీవెనకాల నేను ఉంటాను మీ పరిష్కారమయ్యేంత వరకు మీ వెంట నేనుంటానని కోరుకుంటూ ఏదైతే మంగళవారం రోజు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసు ముందు ధర్నా ఉందో ఆ కార్యక్ర

# కార్తీక మాస మహా రుద్రయాగ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

- పరకాల పట్టణంలో నవంబర్ 3న జరిగే మహోత్సవానికి సన్నాహాలు వేగం



కార్తిక మాస మహా రుద్ర యాగ మహోత్సవం ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. పట్టణ కేంద్రంలోని పశువుల మైదానంలో నవంబర్ 3న జరగనున్న ఈ యాగం కోసం అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీరు వంటి సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని సూచించారు. మహా రుద్రయాగం ఘనంగా, భక్తి శ్రద్ధలతో జరిగేలా అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. అలాగే పరకాల పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వరాలయానికి చెందిన భూమిపై జరుగుతున్న ఆక్రమణ యత్నాలకు ముగింపు పలికిందని ఎమ్మెల్యే తెలిపారు. సర్వే నంబర్ 991లోని 4.11 ఎకరాల భూమి దేవస్థానానికి చెందిందని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై యాగ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఉప్పల్ మెడికల్ ఏజెన్సీ ప్రారంభించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి





ఉప్పల్‌లోని వెంకటేశ్వర కాలనీలో ఉప్పల్ మెడికల్ ఏజెన్సీ ని కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఆదివారం ఉప్పల్ మెడికల్ ఏజెన్సీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేట్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఉప్పల్ లో నాణ్యతా ప్రమాణాలతో అతిపెద్ద ఏజెన్సీ నీ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అలాగే కస్టమర్లకు నాణ్యతను పాటిస్తూ ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిక్కుమల అశోక్ గుప్తా, వేణుగోపాల్ శర్మ, బిక్కుమాల రవి గుప్తా, రాజేందర్ గుప్తా, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి, బికుమాల అంజయ్య, శ్రీనివాస్ శర్మ, బికుమాల రమేష్, మా శెట్టి రాఘవేంద్ర, పాలడుగు సంపత్, బూత్కూర్ రాజు, బిక్కుమాల సంతోష్, బచ రామ, తీగ గిరిధర్, రంగుల శేఖర్, ఇతర మెడికల్ షాప్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి...ఉత్తదే

- పెట్టుబడి ఎక్కువ దిగుబడి తక్కువ
- అన్నదాతలకు నట్టేట మంచిగా వర్షాలు ఎకరానికి నాలుగు క్వింటాళ్ల పత్తి మాత్రమే
- రెండు ఏళ్లుగా రైతును సాగు అంతంత మాత్రమేలి



తెలంగాణలో తెల్ల బంగారం రైతులు తెల్లబోతున్నారు గత కొన్ని ఏళ్లుగా సంగారెడ్డి జిల్లా ఝరాసంఘం మండలంలో పత్తి ప్రధాన పంటగా సాగు చేస్తున్నారు గడిచిన రెండు ఏళ్లలో రైతులకు నష్టాన్ని మిగులుస్తుంది ఎకరానికి 10 నుంచి 15 వరకు రావలసిన దిగుబడి గడచిన కాలంలో నాలుగు నుంచి ఆరు మధ్యలో దిగుబడి రావడంతో రైతులు నష్టపోవడం జరుగుతుంది కాలానికి అనుగుణంగా పెట్టుబడును అధిక మొత్తము కావడంతో రైతులకు పెట్టుబడి సహాయం కూడా మిగలడం లేదు పత్తి పంట వేసినప్పుడు మొక్కలు ఎదిగే సమయంలో వర్షం కురవలేదు అప్పుడు ఆ విధంగా మొక్కలు ఎదగలేదు వర్షాలు పడడం స్టార్ట్ అయినంక ఇప్పటివరకు పత్తి పంటకు కతా పుత సమయంలో భారీ వర్షాలు కురవడం వల్ల పంట అధిక మొత్తంలో నష్టం వాటిల్లింది కావున ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు

# కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీలకు భారీ నిధులు మంజూరు: చేయించిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింహారావు



జగిత్యాల జిల్లా కోరుట్ల. మెట్ పల్లి మున్సిపాలిటీలకు భారీ మొత్తంలో నిధుల మంజూరు చేపించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు యు ఐ డి ఎఫ్ పథకం లో భాగంగా కోరుట్ల.మెట్ పల్లి ఒక్కో మున్సిపాలిటీకి 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారు మొత్తంగా 37 కోట్ల 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారు ఈ నిధుల మంజూరు విషమై పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించిన జువ్వాడి నర్సింగరావు నిధులు మంజూరు కు కృషి చేశారు నిధులు మంజూరు కి కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

# ఉప్పల్ మెడికల్ ఏజెన్సీ ప్రారంభించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్‌లోని వెంకటేశ్వర కాలనీలో ఉప్పల్ మెడికల్ ఏజెన్సీ ని కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఆదివారం ఉప్పల్ మెడికల్ ఏజెన్సీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేట్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఉప్పల్ లో నాణ్యతా ప్రమాణాలతో అతిపెద్ద ఏజెన్సీ నీ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అలాగే కస్టమర్లకు నాణ్యతను పాటిస్తూ ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిక్కుమల అశోక్ గుప్తా, వేణుగోపాల్ శర్మ, బిక్కుమాల రవి గుప్తా, రాజేందర్ గుప్తా, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి, బికుమాల అంజయ్య, శ్రీనివాస్ శర్మ, బికుమాల రమేష్, మా శెట్టి రాఘవేంద్ర, పాలడుగు సంపత్, బూత్కూర్ రాజు, బిక్కుమాల సంతోష్, బచ రామ, తీగ గిరిధర్, రంగుల శేఖర్, ఇతర మెడికల్ షాప్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు

ఝరాసంగం మండల బోయిని ప్రశాంత్ రమ్యశ్రీ వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ సంగారెడ్డి జిల్లా చైర్పర్సన్ సునీత హనుమంతరావు పాటిల్ యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు ఉదయ్ శంకర్ పాటిల్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది